తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ | సూర్యాపేట | యాదాద్రి భువనగిరి
సోమవారం 22 ఆగస్టు 2022 8 పేజీలు



## ముత్యాలమ్మకు పూజలు



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డలో నిలిచిన కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో మాటాముచ్చట కలిపి, ఆప్యాయంగా పలకరించారు. దేవాలయ కమిటీ మెంబర్లు మంత్రిని శాలువాలతో సన్మానించారు.

# కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఏటియంగా మారింది





-తెలంగాణలో బిజెపి అధికారం చేపట్టాకా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుందాం

-అమిత్‌షా ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరిక

-బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అమిత్‌షా

-దుబ్బాక, హుజురాబాద్ తరహాలో మునుగోడును తన ఖాతాలో వేసుకునేందుకు బిజెపి సిద్ధం

-తెలంగాణలో టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే

-తెలంగాణ ప్రజలల్లో విశ్వాసం నింపేందుకు కార్యాచరణ సిద్ధం

మునుగోడు సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటంబానికి ఏటిఎంగా మారిం దని కేంద్ర హోంశాఖ మాత్యులు అమీత్‌షా అన్నారు. ఆదివా రం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవ ంను కెసిఆర్ ఎంఐఎంకు భయపడి ఉత్సవాలు నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి తీరుతామన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ. 3వేలు అందుతుందా అని సభలో నిరుద్యోగులను అడిగారు. తెలంగాణలో జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్నారు. నల్లగొండ జిల్లాకు అయిందా అని ప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే బాత్‌రూంల స్కీం కూడా అందించడం లేదన్నారు. రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం, కెసిఆర్ వాగ్ధానాలను తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. కెసిఆర్ మాటలను తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరన్నారు. తెలంగాణ ఏర్పడితే దళిత ముఖ్యమంత్రిని చేస్తానన్న కెసిఆర్ చేయకుండా తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నాడని, మళ్లీ ఎన్నికలు జరిగితే కెసిఆర్ స్థానంలో కెటిఆర్ వస్తాడు కాని తెలంగాణలో దళిత సిఎం కాలేడని పేర్కొన్నారు. హుజూరాబాద్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్ ఓడించేందుకు దళితబంధు పేరుతో ప్రతి ఇంటికి 10లక్షలు ఇస్తానన్ని చెప్పాడు. ప్రజలకు అందుతున్నాయా అని అడిగారు. సిఎం మాటలను తెలంగాణ ప్రజలు నమ్మవద్దు అన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్ని చెప్పి దళితులను మోసం చేశారన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తానని 8సంవత్సరాలు గడిచిన ఇంత వరకు యువతకు ఉపాధి కల్పించలేదు కాని కెసిఆర్ కుటుంబానికి ఉపాధి కలిగిందని గుర్తు చేశారు. తెలంగాణలో రైతులను దగా చేస్తూ మోసం, మాయమాటలతో మోడిపై నిందలు వేయడం సబబు కాదన్నారు. మోడీ రైతులకు అమలు చేస్తున్న విధానాలను తెలంగాణలో అమలు పర్చకుండా, రైతులను దగా చేస్తున్నారన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కేంద్రంపై నెట్టుతున్నారన్నారు. తెలంగాణ ప్రజలు కెసిఆర్ తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వీరికి మళ్లీ అధికారం ఇస్తే ప్రజలు నష్టపోతారు, బిజెపిని ఆదరించడి అభివృద్ధి చేస్తామన్నారు. దేశంలోనే తెలంగాణ పెట్రోల్ ధరలు అధికంగా ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వానికి పెట్రోల్ తగ్గించమని రెండుసార్లు చెప్పిన కూడా తగ్గించలేదన్నారు. తెలంగాణలో అభివృద్ధి విషయంలో అభివృద్ధికి నోచుకుని పనులను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. మోడీజీ ప్రజలు మరవద్దు, మరల అధికారంలోకి తీసుకవద్దాం. మీరందరూ రాజగోపాల్‌రెడ్డికి సహకరించాలన్నారు. తెలంగాణలో బిజెపిని బలోపేత చేయాలన్నారు. తెలంగాణలో కమలం వికసించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాతో పిడికిలి భిగించి నాతో కలిసి రాండి అన్నారు........................ మిగతా 2లో

## మూసీ జల కాలుష్య నివారణలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యం

**భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



మూసి జల కాలుష్య నివారణలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భాధ్యతారాహిత్యంగా ఉన్నదని, గంగా మాదిరిగా మూసిని ఎందుకు ప్రక్షాళన చేయ ంరని, దక్షిణాది రాష్ట్రాల పైన ఎందుకు వివక్ష చూపుతున్నారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శి:చారు. ఆదివారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఆదివారం నుండి 28వ తేది వరకు మూసి జలక ాలుష్య విముక్తికై, మూసి ఆయకట్టు ప్రాంతానికి గోదావరి, కృష్ణ జలాల అందించాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సిపిఎం పోరు యాత్ర ప్రారంభ బహిరంగ సభ గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశ్ అధ్యక్షతన నిర్వహించగా యాత్ర ప్రారంభం సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ... మిగతా 2లో

## నేడు ప్రజావాణి రద్దు: జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:**

స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు సోమవారం ఎల్‌బి స్టేడియం హైద్రాబాద్ నందు ప్రభుత్వం నిర్వహిస్తున్నందున, జిల్లా అధికారులందరూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ముగింపు కార్యక్రమంలో పాల్గొనున్నందున సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. తదుపరి సోమవారం నుండి ప్రజావాణి యధావిధిగా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు

## కాంగ్రెస్ పార్టీ వినూత్న నిరసన కార్యక్రమాలు

**మునుగోడు, ఆగస్టు 21 ప్రభాతవార్త**

మునుగోడులో ప్రజా సమస్యలపై నిరసనగా కాంగ్రెస్ పార్టీ వినూత్న బ్యానర్లను పోలీసులు నిరంకుశంగా తొలగించారు. పెరిగిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన భారీ గ్యాస్ సిలిండర్ బెలూన్లను పోలీసులు తొలగించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో నా ధర రూ. 410, బిజెపిలో హయాంలో ఇప్పుడు నా ధర రూ. 1105 నన్ను కొనే దమ్ముందా, వంట చేసేంత సీన్ ఉందా అంటూ ఏర్పాటు చేసిన భారీ గ్యాస్ సిలిండర్ బెలూన్లు అందరినీ ఆకర్షిస్తున్నాయి. గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటాన్ని టిఆర్ఎస్ అణచివేయడం చూస్తుంటే టిఆర్ఎస్, బిజెపిల మధ్య ఉన్న చీకటి స్నేహం మరోసారి బయటపడిందని మునుగోడు ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ప్రధాని నరేంద్ర మోదీ హైద్రాబాద్ పర్యటన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ హైద్రాబాద్ మొత్తం బిజెపికి వ్యతిరేకంగా బ్యానర్లు ఏర్పాటు చేసినా పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన భారీ గ్యాస్ సిలిండర్ బెలూన్లు తొలగించడం, పోలీసుల పక్షపాత వైఖరికి నిదర్శనంగా మారింది.

# కాళేశ్వరం కెసిఆర్ కుటుంబానికి ఏటియంగా మారింది

( మొదటిపేజీ తరువాయి)

### నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదు: కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి ఆధ్వర్యంలో అమీత్‌షా ఆధ్వర్యం.లో చేరారు. అమీత్‌షా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదని, నేను అమ్ముడుపోయే వ్యక్తిని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ఏ తప్పు చేయలేదు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవం కోసం రాజీనామా చేశాను తప్పా అమ్ముడు పోలేదన్నారు. నా ప్రాణం పోయిన మునుగోడు ప్రజల తలదించుకునే పని చేయను అన్నారు. అవినీతిపరుల తెలంగాణను రక్షిస్తానన్నారు. కెసిఆర్ కుటుంబపాలనకు వ్యతిరేకంగా ముమ్మందు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెలంగాణ ఆత్మగౌరవం కోసమే పోటీ చేస్తాన్నారు. తెలంగాణలో కెసిఆర్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అంతమొందించాలన్నారు. మునుగోడు అభివృద్ధి నిధుల కొరకు ఎన్నోసార్లు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కొరకు వెళ్లితే ఏనాడు కలువలేదన్నారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం రాజీనామా చేశాను. తన రాజీనామాతో ఫాంహౌస్‌లో పడుకున్న కెసిఆర్ మునుగోడుకు కదిలివచ్చాడన్నారు. మునుగోడు ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో జరిగే మలిదశ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ ధర్మయుద్ధంలో గెలుద్దాం, ఈ నియంత పాలనకు బుద్ధి చెప్పాలని కొనియాడారు. తెలంగాణలో అభివృద్ధి పేరు ప్రకటించే దమ్ము కెసిఆర్‌కు లేదన్నారు. మునుగోడు నుండే కెసిఆర్ పతనానికి బీజం పడిందని పేర్కొన్నారు.

### తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని నిలపాలి: ఎమ్మెల్యే ఈటెల రాజేందర్

మునుగోడు ప్రజలు ఇచ్చిన ధైర్యంతో హుజూరాబాద్‌లో విజయం సాధించానని, నిండు మనసుతో ఆశ్వీరదించారని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డ మీద బిజెపి అడుగులు వేస్తుందన్నారు. కెసిఆర్ కాళ్లలో కట్టెబెట్టి ఓ శాడిస్టులాగా నవ్వుకుంటారని, తెలంగాణ ప్రజలను చులకనగా చూస్తున్నారని పేర్కొన్నారు. మునుగోడు గడ్డ బిజెపికి అడ్డా అన్నారు. మునుగోడులో గెలిచి కెసిఆర్ కుటుంబాన్ని బంగాళఖాతంలో కలుపుతామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సెక్రటరీయేట్‌లోని సమస్యలు పరిష్కరించని ముఖ్యమంత్రి నేడు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో సెక్రటరీయేట్ గేట్‌లు తెర్చుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి తరుణ్‌చుక్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, రాజ్యసభ సభ్యుడు, పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డా.లక్ష్మణ్, విజయశాంతి, డికె అరుణ, మురళీధర్‌రావు, సుధాకర్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, వివేక్, ఇంద్రసేనారెడ్డి, అరవింద్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు గంగిడి మనోహరెడ్డి, రాపోల్ ఆనందభాస్కర్, కొండా విశ్వేశర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# మూసీ జల కాలుష్య నివారణలో కేంద్ర ప్రభుత్వం బాధ్యతారాహిత్యం

(మొదటిపేజీ తరువాయి)

హాజరై మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉత్తరాది రాష్ట్రాల అభివృద్ధి ఇతర ప్రాంతాల మీద చిత్తశుద్ధి లేదని విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి విషయంలో ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాల్‌రాజు, మంగ నర్సింహులు, కల్లూరి మల్లేశం, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దాసరి పాండు, మేక అశోక్‌రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనంరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, గ్రామ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత, ఎంపిటిసి గునుగుంట్ల కృలన, జిల్లా కమిటి సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, బబ్బూరి పోశెట్టి, గంగాదేవి సైదులు, మాయ కృష్ణ, అన్నంపట్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ఠాపనకు సిద్దమైన నవగ్రహా విగ్రహాలు



**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో నూతన నవగ్రహ, శిఖర ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగినది. గురువారం కలశ స్థాపనతో ప్రారంభమయిన పూజాది హోమములు శనివారం విగ్రహ, శిఖర స్థాపన,పూర్ణాహుతి కార్యక్రమాలతో ముగిసినవి. పూజాకార్యక్రమాలలో భాగంగా శనివారం ప్రాత:కాలం వేదపారాయణం,గవ్యాంత పూజలు, మార్జనలు, పీఠపూజ, రత్నన్యాసము, పీఠన్యాసము, సుముహూర్తం, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలు, కళాహోమాలు, మూలమంత్ర హోమాలు,మహాపూర్ణాహుతి, జీవన్యాసము, ప్రాణప్రతిష్ఠా, గోదృష్టి, మహాకుంభము, మహాకుంభాభిషేకము,ప్రధమ హారతి, దర్శనం, అలంకరణ,పండిత సన్మానములు, మహదాశ్వీరచనములు, కంకణ విమోచనము అనంతరం అన్నప్రసాద వితరణ జరిగినవి.మేళతాళాలతో నవగ్రహాల ప్రతిష్ఠాపన ఆద్యంతం శాస్త్రోక్తంగా నిర్వహించారు అర్చకులు అనంతరం నవగ్రహ ప్రతిష్ఠాపన దాతలు ప్రముఖ వ్యాపార వేత్త పసునూరి దయాకర్ వాసవి దంపతులకు వేద పండితులు మహదాశీర్వచనములు చేసి స్వామి వారి అక్షింతలు, తీర్ధ ప్రసాదములను అందజేశారు.పూజాది కార్యక్రమాలలో అర్చకులు రాగిచేడు శ్రీకాంత్ శర్మ, గండెపూడి జానకిరామ శర్మ, ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులు,కారంపూడి సంపత్ కుమార్ చారి, నిడిగొండ భగవాన్ శర్మ, రాజు చారి, రాజేశ్ , మనికంఠ వెంకన్న చారుౖలు,పసునూరి శ్రీనివాస్, దోసపాటి విష్ణుమూర్తి,అమరవాది రాములు, బండారు శ్రీనివాస్,బండారు రాంబాబు,మీలా కిషోర్, బిల్లకంటి శ్రీకాంత్, బెల్లి ధశరధ, వెంకన్న, పసునూరి పాండురంగయ్య,నరిసింహ్మ,అశోక్, శ్రీశైలం,నారాయణ, మంచికంటి శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్‌రావు, ప్రసాద్,చొల్లేటి శ్రీనివాసాచారి, గర్రె వెంకన్న,దోసపాటి రఘు,కందగట్ల శ్రీను,రఘుపతిరెడ్డి,గణేష్, రామలింగం, వరలక్ష్మీ,భాగ్యమ్మ, కళమ్మ,మంజుల,రత్నావతి,కళావతి,గీత,రాజ్యలక్ష్మి,ఉంద్ర భాగ్యమ్మ,కొప్పు భాగ్యలక్ష్మి, వనజ,హనుమాన్ భక్త మండలి సభ్యులు,మరియు అధిక సంఖ్యలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# 29వ రోజుకు చేరుకున్న పోరాటం



రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

**నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త**

అమ్మనబోలు గ్రామాన్ని పరిసర 14 గ్రామాలను కలిపి నూతన మండలంగా ప్రకటించాలని కోరుతూ మండల సాధన సమితి సభ్యులు చేస్తున్న పోరాటం 29 రోజులకు చేరుకుంది.గత 29 రోజులుగా మండల సాధన మితి సభ్యులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా తమ వినతిని ఆమోదించాలని వారు కోరుతున్నారు.

# రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పీకేసేటటువంటి ఘట్టం

### నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన కమలనాథులు

### అశేష జనంతో కిక్కిరిసిన సభా ప్రాంగణం

### తెలంగాణలో కమలం వికసిస్తే అభివృద్ధిలో దూసుకెళ్తుంది

### బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

### కాషాయ జెండా కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**మునుగోడు,ఆగస్టు 21 ప్రభాతవార్త:**

ఒక నాయకుడు కేవలం బిజెపిలో సభ్యత్వం తీసుకోవడం కాదు అది మొత్తం రాష్ట్రంలో కూడా రాబోయే రోజుల్లో కెసిఆర్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పీకేసేటటువంటి ఘట్టంగా భావిస్తున్నామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్నారు. రాజగోపాల్‌రెడ్డి రాజీనామా అనంతరం రాష్ట్ర రాజకీయాల్లో పెనుమార్పులు జరుగుతున్నాయని ఈ నేపధ్యంలో రాజీనామా చేసిన రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరేందుకు మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు ప్రజల ఆత్మగౌరవ, సమరభేరి సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిధులుగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పాల్గొని మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి అలయ్ బలయ్ తీసుకున్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పక్కన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమరభేరి సభలో అమిత్‌షా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తరపున నేను స్వయంగా హామీ ఇస్తున్నానని, రాజగోపాల్‌రెడ్డిని గెలిపిస్తే ఒక పొగలాగా కెసిఆర్ ప్రభుత్వం మాయమైపోతుందన్నారు. కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ఏమి వాగ్దానం చేశారని ప్రశ్నించారు. ఎంఐఎంకు భయపడే కెసిఆర్ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని ఆరోపించారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారకంగా జరుపుకుందామన్నారు. కెసిఆర్ ఎంఐఎంకు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడం లేదని, రాబోయే రోజుల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారకంగా నిర్వహించి అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి తీరుతామన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ప్రతి నెలా రూ. 3 వేలు ఇస్తామని వాగ్దానం చేసి హామీని అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశాడన్నారు. జిల్లాకొక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామని గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. అర్హులైన నిరుపేదలైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి నేటికీ ఏ ఒక్కరికి కూడా ఇళ్లు ఇవ్వకపోగా కనీసం మరుగుదొడ్లు కూడా ఇవ్వలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ప్రధాని మోదీ ఇస్తున్న మరుగుదొడ్ల విషయంలో కూడా కెసిఆర్ అడ్డుపడుతున్నాడన్నారు. తెలంగాణ ఏర్పడితే దళిత ముఖ్యమంత్రిని చేస్తానని ఇచ్చిన హామీ అమలుకు నోచుకుందా అని నిలదీశారు. టిఆర్ఎస్ మరొకసారి ఎన్నికల్లో గెలిస్తే కెసిఆర్ స్థానంలో కెటిఆర్ వస్తారని, దళితున్ని ముఖ్యమంత్రిని చేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. హుజూరాబాద్ ఎన్నికల్లో ఈటెల రాజేందర్‌ను ఓడించే లక్ష్యంతో దళిత బంధు పథకం పేరుతో ప్రతి దళితునికి రూ. 10 లక్షలు ఇస్తానని, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తానని, గిరిజనులకు ఒక ఎకరం భూమి ఇస్తామని నేటికీ ఇవ్వలేదన్నారు. గత ఎనిమిది సంవత్సరాల్లో నిరుద్యోగ యువత ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించలేదన్నారు. కెసిఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉపాధి నిండుగా లభిస్తుందన్నారు. రాజగోపాల్‌రెడ్డిని గెలిపించాలని, రాబోయే రోజుల్లో తెలంగాణ అభివృద్ధి విషయంలో మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అభివృద్ధిలో తెలంగాణను ముందుకు తీసుకుపోయేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే సందర్భమని, ఈ రోజు వేసే అడుగు తెలంగాణ ప్రజల కోసం, ఆత్మబలిదానంతో ఏర్పడ్డ తెలంగాణ నేడు మోసకారి దగాకోరు కుటుంబం చేతిలో విలవిలలాడుతుందన్నారు. అందుకే నేడు మునుగోడు వేదికగా మరోసారి సమరభేరి మోగించాల్సిందిగా కోరుతున్నానన్నారు. మునుగోడు ప్రజల మీద విశ్వాసంతో నేనెప్పుడూ తప్పు చేయలేదని, నేనెవరికీ అమ్ముడు పోలేదని, ప్రజా సంక్షేమం కోసమే బిజెపిలో చేరానన్నారు. నా ప్రాణం పోయినా మునుగోడు ప్రజలు తలదించుకునే పని చేయనని, నా రాజీనామాతో ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే మునుగోడు ప్రజలు ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇవ్వాలని, పార్టీల మధ్య జరిగే ఎన్నిక కాదని, కెసిఆర్ కుటుంబానికి, తెలంగాణ ప్రజలకు, మునుగోడు ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమని రాబోయే ఎన్నికల్లో ఉద్యమకారులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. మునుగోడుతోనే కెసిఆర్ పతనం ప్రారంభమవుతుందన్నారు. కేంద్ర పర్యాటకశాఖ సహాయ మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబ అవినీతి పాలనకు చరమగీతం పాడడం కోసమే ఈ ఉప ఎన్నిక అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెయ్యి గ్రామాలకు రూ. 750 కోట్లు బిజెపి ప్రభుత్వం కేటాయించిందన్నారు. మీకు దురద పెడితే మీరు గోక్కోండి కెసిఆర్ మమ్ములను గోకమాకు, మునుగోడు గడ్డ మీద టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టి పాతరేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ఎంపి అరవింద్, డాక్టర్ లక్ష్మణ్, దుబ్బాక ఎమెమ్మెల్యే రఘునందన్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి, రాజాసింగ్, మాజీ ఎంపి వివేక్, జితేందర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రెడ్డి, నల్లు ఇంద్రసేనారెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, డికె అరుణ, దాసోజు శ్రావణ్, కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల ఇక్కట్లు తీర్చేందుకు రోడ్డు ఏర్పాటు



బీబీనగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త

గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. బీబీనగర్ మండలం మక్త అనంతారం నుంచి పెద్దగూడెం మూసీ కాల్వ వైపు పోయే దారి అస్తవ్యస్తంగా ఉన్నందున రాకపోకలకు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా మండల పరిషత్ నిధుల నుంచి చేపట్టబోయే రోడ్డు నిర్మాణ పనులను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన సదుపాయాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మక్త అనంతారం సర్పంచు పసులాది లావణ్య శ్రీనివాస్, రాములు, ఉప సర్పంచు వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## దెబ్బతిన్న బ్రిడ్జీని పరిశీలించిన ఎంపిపి

బీబీనగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రావిపహాడ్ తండా నుంచి అనాజిపూర్‌కు వెళ్లే మార్గ మధ్యలో గల బ్రిడ్జీపై ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని, దీంతో రాకపోకలు ఇబ్బందిగా మారాయన్న ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ బ్రిడ్జీని సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రావి పహాడ్ సర్పంచు ఉవ్వర్ల పద్మ శ్రీశైలం, తండా సర్పంచు మహేష్, సింగిల్‌విండో డైరెక్టర్ మదన , మాజీ వైఎస్ ఎంపిపి లింగయ్యగౌడ్, వివిధ గ్రామాల నాయకులు తదితరులున్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు

చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో ముత్యాలమ్మ బోనాల మహోత్సవ వేడుకలను ఆదివారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఆలయ కమిటీ అధ్యక్షులు సందగళ్ల సతీష్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్‌ల దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలతో ఊరేగింపు ద్వారా ఆలయానికి చేరుకుని అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, ఆలె నాగరాజు తదితరులున్నారు.

## చౌటుప్పల్ ఇండోర్ స్టేడియంలో హరితహారం



చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డు పరిధిలో గల ఇండోర్ స్టేడియం క్రీడా ప్రాంగణంలో ఆదివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తెలంగాణకు హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నివాస ప్రాంతల్లో విరివిగా మొక్కలను నాటి పెరుగుతున్న గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్లు సుత్తాన్ రాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, ఎఇ రేణుకుమార్, మెస్మా సిబ్బంది, మున్సిపల్ బిల్ కలెక్టర్లు తదితరులున్నారు.

## హాలియా మున్సిపాలిటీలో ఊరబోనాలు

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:

హాలియా మున్సిపాలిటీలో అదివారం ఊరబోనాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దకాపు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ప్రజలు బొడ్రాయి వద్ద భక్తిశ్రద్దలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, పెద్దగొల్ల నడ్డి రామచంద్రయ్య, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, వాసుదేవుల వెంకట్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, కిలారి కృష్ణ, పాండునాయక్, గోవిందు, తిరుతపయ్య, దండెం రాంరెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మీదుగా అమిత్‌షా హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం

చౌటుప్పల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

మునుగోడులో నిర్వహించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరిక సందర్భంగా నిర్వహించిన ఆత్మగౌరవ సభకు భారత హోంశాఖా మంత్రి అమిత్‌షా హాజరయ్యారు. తిరుగు ప్రయాణంలో చౌటుప్పల్ మీదుగా హైద్రాబాద్‌కు వెళ్తున్న సందర భంగా తంగడపల్లి రోడ్డు నుంచి హైద్రాబాద్ వైపు వెళ్లే వాహనాలను నిలిపివేశారు. దీంతో గంట సేపు చిట్యాల మండలం గుండ్రాంపల్లి వరకు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిల్చిపోయాయి. చౌటుప్పల్ మీదుగా అమిత్‌షా వెళ్లిపోయిన తర్వాత వాహనాలను రాకపోకలు సాగాయి. పోలీసులు వాహణదారులకు ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్దీకరించారు.

## కన్నుల పండుగగా బోనాల మహోత్సవ వేడుకలు



వలిగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

వలిగొండ పట్టణంలో కురుమల కులదైవం అయిన బీరప్ప స్వామికి, అక్క మహంకాళికి, యాదవుల కుల దైవమైన బుగ్గ పోచమ్మలకు ఆదివారం బోనాల మహోత్సవ వేడుకలను కున్నల పండుగగా నిర్వహించారు. ఆటా.. పాటలు, ఒగ్గు కళాకారుల నృత్యాల, శివసతుతల చిందులతో బోనాలను ఊరేగింపు నిర్వహించి దేవతామూర్తులకు సమర్పించారు. బోనాల వేడుకలకు డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కమార్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుల పెద్దలు అనిల్‌కుమార్‌రెడ్డిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, ఎమ్మె లింగస్వామి, కుందారపు స్వామి, మల్లయ్య తదితరులున్నారు.

## యువత క్రీడానైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

వైస్ ఎంపిపి నాగటి ఉపెందర్



రామన్నపేట, ఆగస్టు21 ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్ సూచించారు. స్వేరోస్ ఆద్వర్యంలో మండలంలోని శోభనాద్రిపురం గ్రామంలో ఆదివారం క్రీ,,శేలు కంచి హనుమనమ్మవెంకయ్య గార్ల స్మారకార్థం ఎర్ర నరేష్ అద్యక్షతన నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. ఈ సందర్బంగా ఉపెందర్ మాట్లాడుతూ క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండడానికి ఉపయోగపడ్తాయని తెలిపారు. క్రీడలతో చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు అలవడ్తాయని, క్రీడల్లో గెలవు, ఓటములు సహజమని నేటి ఓటమే రేపటి విజయానికి నాందని, ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ నాయకులు నోముల యాదగిరి, ఎర్ర భిక్షపతి, కంచి బాలకృష్ణ, ఎర్ర లింగస్వామి, బందెల మహేష్, శివకంచి నరేష్, కంచి యాదయ్య, జంగిలి దివ్య తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను పెంచి ప్రాణవాయును పంచాలి

హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:

పర్యావరణ పరిరక్షణకు చెట్లే మూలాధారణం అని చెట్లను పెంచి ప్రాణవాయును పంచాలని హాలియా మున్సిలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, కమీసనర్ కందిమళ్ల వీరారెడ్డి అన్నారు. 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అదివారం మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్‌నగర్, ఫ్రీడమ్ పార్క్‌లలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించి మొక్కలను నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ చెట్లను నాటడమే కాకుండా వాటిని సంరక్షణ చేయలని ఇది సమాజంలో మన అందరి బాధ్యత అన్నారు. తెలంగాణ హరితహారం దేశంలోనే ప్రతిష్టాత్మక కార్యక్రమం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు వర్ర వెంకట్‌రెడ్డి, ప్రసాద్‌నాయక్, నల్లబోతు వెంకటయ్య, మున్సిపాల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



చిట్యాల రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పేర్కొన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో వన మహోత్సవంలో భాగంగా ఆదివారం పట్టణంలోని నీలగిరి అర్బన్ పార్కులో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అడవులు మానవ మనుగడకు జీవనాధారమని, జిల్లాలో అడవుల శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని నందనవనం అర్బన్ పార్కులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ మొక్కలు నాటారు. జిల్లా అటవీ అధికారి రాంబాబు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో మొక్కలు నాటిన సర్పంచ్



చిట్యాల రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఆంగ్లేయుల పాలన నుండి దేశం విముక్తి పొంది 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి గ్రామ శివారులోని జయభేరి ఇన్‌ఫ్రా వెంచర్‌లో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ మొక్కలు నాటారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సా ్వతంత్ర్య సమరయోధులను, ఎందరో మహానుభావుల త్యాగఫలాలను పూటి తరానికి వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వాములవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి మట్టపల్లి కృష్ణయ్య, వార్డు సభ్యురాలు మారగోని విజయ అంజయ్య, నాయకులు రత్నం నర్సింహ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగాలో బంగారు పథకాలు




హాలియా, ప్రభాతవార్త. అగస్టు 21:

తెలంగాణ యోగా అసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నల్లగొండ ఎన్‌జీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి యెగా అసన పోటీల్లో అనుముల మండలం పులిమామిడి గ్రామ సమీపంలోని శ్రీవిద్యాలయ విద్యార్థులు చిట్టిమళ్ల జ్ఞానేశ్వరీ(8వ తరగతి), చిట్టిమళ్ల హేమంత్(4వ తరగతి) బొమ్మపాల ప్రశాంత్, పిచరణ్‌తేజ(5వ తరగతి)లు బంగారు పథకాలు, చిత్రం ధనలక్ష్మి(7వ తరగతి', సీహెచ్ యశస్వీని(4వ తరగతి)లు రజత పథకాలను సాధించారు. పాఠశాల నుంచి మొత్తం 10 మంది విద్యార్థులు సెప్టెబర్ నెలలో హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అర్.శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రత్నకుమారి, రవి, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటేశ్‌లు అభినందించారు.

## పల్లె ప్రకృతి వనాలను శ్రద్ధగా పెంచాలి

మేళ్ళచెరువు ఆగష్ట్ 21 ప్రభాతవార్త



స్వతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమాలలో భాగంగా ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలోగల పల్లె ప్రకృతి వనాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలోగల పల్లె ప్రకృతి వనాలను శ్రద్ధగా పెంచాలని కోరారు. ఖాళీ ఉన్న చోట వెంటనే నూతన మొక్కలను నాటాలని అన్నారు. అన్ని గ్రామాలలో గల పల్లె ప్రకృతివనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఎంపివో వీరయ్య, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామాపురంలో వైభవంగా బోనాల ఉత్సవం

మేళ్ళచెరువు ఆగష్ట్ 21 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం గ్రామంలో శ్రావణ ఆదివారం సందర్భంగా గ్రామంలోగల గ్రామ దేవతల ఆలయాలలో బోనాల ఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. మేళ తాళములతో, భజన కోలాటములతో బోనాలను ఊరేగింపు కార్య క్రమం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావుతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితో పర్యావరణాన్ని పరిరక్షించాలి

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



నేరేడుచర్లటౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త

స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తితో పర్యావరణాన్ని పరిరక్షించాలని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి పిలుపునిచ్చారు. ఆయన ఆదివారం నేరేడుచర్లలోని ఆర్టీసి బస్టాండ్‌లో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటడమే గాకుండా సంరక్షణ బాధ్యతలు కూడా చేపట్టాలన్నారు. హరితహారానికి వచ్చిన ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులను వసతి గృహాల నిర్వహణపై మెను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, జడ్‌పిటిసి రాపోలు నరసయ్య, మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్ సయ్యద్‌బాషా, మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, సహకార సంఘచైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, టిఆర్ఎస్ మాజీ జడ్‌పిటిసి అన్నపురెడ్డి నారాయణరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, నారాయణ, రూపాని ఉదయ్, ఇంజమూరి రాజేష్, పోకబత్తిని రాజేష్, వస్కుల సుదర్శన్, సైదిరెడ్డి, హాస్టల్ వార్డెన్లు సైదులు, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు సభకు తరలివెళ్లిన బిజెపి నాయకులు

తిరుమలగిరి ఆగష్ట్ 21 ప్రభాతవార్త



మునుగోడు నియోజకవర్గంలో బిజెపి ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు తిరుమలగిరి నుండి బిజెపి నాయకులు ఆదివారం తరలివెళ్లారు. సభకు తరలివెళ్లిన వారిలో కొండా సోమయ్య, యాకవరెడ్డి, వెంకటరెడ్డి, కొండా సోమయ్య, సంతోష్‌నాయక్, సోమిరెడ్డి, బిజెపి నాయకులు తదితరులున్నారు.

## 23న విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

తిరుమలగిరి ఆగష్ట్ 21 ప్రభాతవార్త

రాజస్థాన్‌లో జరిగిన ఇంద్రకుమార్ మేగావాల్ హత్యను నిరసిస్తూ ఈనెల 23న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయడం కోసం అందరు సహకరించాలని మండలకేంద్రంలోని రాఘవేంద్ర జూనియర్ కళాశాలలో రౌండ్ టేబుల్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్‌ఛార్జ్ కందుకూరి సోమన్న మాట్లాడుతూ రాజస్థాన్‌లోని జాలుజిల్లా సూరన్న గ్రామంలో పాఠశాలలో మంచినీళ్లు తాగిన ఇంద్రకుమార్ మేగావాల్‌ను అదే స్కూల్ టీచర్ చేసిన హత్యకు నిరసనగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 23న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ హత్యను ప్రజాసంఘాల నాయకులు ఖండించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గొల్ల, కురుమ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కరాజు తిరుపతి, తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ ముల్కపురి శ్రీకాంత్‌గౌడ్, ఎంఎస్ఎఫ్ ఉమ్మడి జిల్లా నాయకులు కందుకూరి శ్రీను, ఫత్తేపురం యాదగిరి, శ్యామ్, శ్రీనునాయక్, కుక్కల సోమేష్, శ్రీను, రమేష్, రాకేష్, కార్తీక్, పరుశరాములు, రవి, దయాకర్, నరేష్, కందుకూరి సురేష్, వీరన్న, నాగరాజు, వినోద్, మహేష్, అనుదీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ శంకుస్థాపన

- దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ పునః నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులందరు కలిసి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం నిర్మించుకోవడం శుభసూచకమని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందనిఅన్నారు. తెరాస ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. శ్రీసీతారామచంద్రస్వామి దీవెనలతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ కర్నాటి అంజిరెడ్డి, ఎంపిటిసి వల్లభనేని విజయలక్ష్మి నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ జాతర

హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త

మండలంలోని లక్కవరం గ్రామంలో ముత్యాలమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. పోతురాజుల నాట్యప్రదర్శనలతో, బోనాలతో భారీ ఊరేగింపుగా బోనాలు ఆలయం వద్దకు చేరుకున్నాయి. గ్రామ పెద్దకాపు కొనుగంటి పెద చెన్నారెడ్డి బోనం చెల్లించడంతో జాతర ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చామకూరి గురుపాదం, చామకూరి మధు, ఎడ్ల కోటిరెడ్డి, కోనుగంటి కోటిరెడ్డి, బొమ్మగాని శ్రీను, సోమయ్య, కొత్త వీరయ్య, రణపంగు వెంకన్న, దుగ్గి వెంకన్న, మోదీనా, సత్యం, సాయి, హుస్సేన్, ముఖేష్, సతీష్, శంషోన్ తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం

ఆలేరుటౌన్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో 75వ స్వాతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా వనమహోత్సవంలో భాగంగా గోల్డెన్ సిటీ వెంచర్ ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వార్డు కౌన్సిలర్ మోర్తల సునీత రమణారెడ్డి, మూడో వార్డు బేతి రాములు, పత్తి వెంకటేష్, కోఆప్షన్ మెంబర్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న టీఆర్ఎస్ జిల్లా నాయకులు

సూర్యాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగ మహోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ జిల్లా నాయకులు శనగాని రాంబాబుగౌడ్, పెద్దలు కక్కిరేణి నాగయ్య, బైరు దుర్గయ్యలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాంబాబు గౌడ్ మాట్లాడుతూ చల్లని తల్లి ఇంద్రవెల్లి ముత్యాలమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాన్ని భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## వర్గీకరణ వద్దు అభివృద్దే ముద్దు

సూర్యాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



వర్గీకరణ వద్దు అని అబివృద్దే ముద్దు అని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో రితిక ఇన్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాలలంతా ఐక్యంగా ఉండి పోరాడాలని, పోరాడితేనే తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని అన్నారు. బిజేపీ ప్రభుత్వం వర్గీకరణ అంశాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం ద్వారానే దళితులకు రాజ్యాంగపరమైన రిజర్వేషన్ పలాలు అందుతున్నాయని తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా మాల మహానాడు అధ్యక్షుడిగా యశోద రవిని నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మేక వెంకన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీదర్‌రావు, బొల్లెద్దు దశరథ, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి గాజుల రాంబాయమ్మ, జిల్లా అధ్యక్షురాలు పిట్టల బాగ్యమ్మ పాల్గొన్నారు.

## ఖబ్రస్తాన్‌లో మొక్కలు నాటిన నాయకులు

పెన్‌పహాడ్, ఆగస్టు 21, ప్రభాతవార్త:



75వ స్వతంత్ర దినోత్సవం వజ్రోత్సవ వారోత్సవాలు ముగింపులో బాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ముస్లింల పవిత్ర ప్రదేశం ఖబ్రస్తాన్లో నాయకులు మొక్కలను నాటారు. ఈ సందర్బంగా ఎంపీపీ నెమ్మాది బిక్షం ముఖ్యఅతిథిగా విచ్చేసి మొక్కలు నాటి మాట్లాడారు. మొక్కలు మానవ మనుగడకు ఆదారమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాచారి, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మ, కోఆప్షన్ సభ్యులు, షేక్ రఫీ, సూపరిండెంట్ బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను పచ్చని తివాచిగా మార్చేందుకు ప్రత్యేక కృషి

పార్కుల సుందరీకరణకు అధిక ప్రాధాన్యత

రాష్ట్ర విద్యుత్ శాఖ గుంటకండ్ల మంత్రి జగదీష్‌రెడ్డి



సూర్యాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

జిల్లాలను పచ్చని తివాచిగా మార్చేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాలో స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో బాగంగా వనమహోత్సవ కార్యక్రమంలో చివ్వెంల మండలం ఉండుగొండలో గల అటవీశాఖ అర్బన్ పార్కును మంత్రి ప్రారంభించి జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పి. అన్నపూర్ణలతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాలో పట్టణ ప్రగతి కింద 144 పార్కులు, అలాగే పల్లె ప్రగతికి కింద 679 పార్కులను చేపట్టామని అన్నారు. చెట్టు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని అన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 23న విద్యాసంస్థలకు బంద్

తుంగతుర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాజస్థాన్ రాష్ట్రంలో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో మూడో తరగతి చదువుతున్న దళిత విద్యార్థి ఇంద్ర కుమార్ మెగ్వాల్‌ను కులతత్వంతో హత్య చేయడాన్ని నిరసిస్తూ ఈ నెల 23న విద్యాసంస్థల బంద్‌కు పిలిపిస్తున్నట్లు వికలాంగుల హకునకల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గద్దం ఖాసీం అన్నారు. ఆదివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అందరు విద్యార్థులు తాగే మంచినీళ్లను దళిత విద్యార్థి తాగాడని కారణంతో బాలుడిని తీవ్రంగా హింసించడంతో మరణించాడని అన్నారు. దీనికి నిరసనగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 21 ప్రభాతవార్త



గ్రామ దేవతలను ఆరాధించడం తెలంగాణ సంస్కృతి అని శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్ పట్టణంలో పెద్ద ముత్యాలమ్మ పండుగ సందర్భంగా ముత్యాలమ్మ గుడిలో ఎమ్మెల్యే సతీసమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముత్యాలమ్మ పండుగ నిర్వహించడం అనాదిగా వస్తుందని, ముత్యాలమ్మ తల్లిని దరి ్శంచుకోవడంలో గ్రామంలోని ప్రజలకు ఆయురారోగా ్య లు, పాడిపంటలు కలుగుతాయని ప్రజల గట్టి విశ్వాసం అన్నారు. తెలంగాణ ప్రభుత ్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పండుగలలో భాగస్వామ్యం అయి ప్రజల నమ్మకాలకు, విశ్వాసాలకు అండగా ఉంటుందన్నారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ముత్యాలమ్మ తల్లి పండుగను ఆనందో త్సా హాలతో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్స న్ గెల్లి అర్చన రవి, మాజీ మున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, ఎంఎ పి గూడెపు శ్రీనివాస్, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, కౌన్సి లర్లు, నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

## . ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



మఠంపల్లి ఆగష్ట్ 21 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామివారి నిత్యకళ్యాణం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. కళా ్యణాన్ని తిలకించేందుకు వివిధ ప్రాంతాలనుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహి ంచి స్వామివారి కళ్యాణంను తిలకించి తరించారు. అర్చకులు స్వామివారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్ధప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మ కర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్, అర చ్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## హరితహారం తెలంగాణకే మణిహారం



కోదాడ రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

హరితహార కార్యక్రమం తెలంగాణకే మణిహారమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి చింతా కవితారెడ్డి ఆధ్వర్యంలో వజ్రోత్స వ వేడుకల సందర్భంగా వన మహోత్స వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం తెలంగాణకే మణిహారమని, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాద్యత అన్నారు. వనం బాగుంటేనే మనం బాగుంటామని, 75వ స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా స్వతంత్ర భారత వజ్రోత్స వ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. దేశ సమై క్యతను పెంపొందించేలా భారతీయత ఉట్టిపడేలా భారతీయులు గర్వపడేలా వేడుకలను ఘనంగా జరుపుకున్నామన్నారు. అందరూ పెద్ద మొత్తంలో మొక్కలు నాటి ప్రాణకోటికి జీవనాధారమైన మొక్కలను సంరక్షించుకునే సామాజిక భాద్యతను ప్రతి ఒక్కరూ తమ వంతు భాద్యతగా భావించి వన సంరక్షణ చేయా లన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితారెడ్డి, ఎంపిడివో విజయశ్రీ, పంచా యితీరాజ్ ఎఈ రాము, వెంకన్న, తానియా, నాగేశ్వరరావు, రవినాయక్, సైదులు, వంటిపులి శ్రీను, పాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

కోదాడ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఈ నెల 23న నిర్వహించతలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజు అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఎంఎస్‌ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజు రోజుకు దేశంలో దళితులపై దా డులు పెరుగుతున్నాయని, రాజస్థాన్‌లోని సురానా గ్రామంలో కుండలో మంచి నీరు తాగాడన్న నెపంతో కులం పేరుతో స్కూల్ టీచర్ చేసిన దాడిలో దళిత బాలుడు ఇంద్రకుమార్ మెగ్వాల్ హత్యను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 23న తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గ నాయకులు యలమర్తి రాము మాదిగ, కొండపల్లి ఆంజనేయులు, పుల్లూరి ఏసోబు, కుక్కల కృష్ణ, సోమపంగు నరేష్, గజ్జి గోపి, రామకృష్ణ, దీపక్, శశికాంత్, రోహిత్, యశ్వంత్, రవిచంద్ర, భానుప్రకాష్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

## సమరభేరి సభకు తరలిన బిజెపి నాయకులు

నడిగూడెం, ఆగస్టు 21 ప్రభాతవార్త

మునుగోడులో ఆదివారం జరిగిన బిజెపి సమరభేరి సభకు మండలం నుండి బిజెపి నాయకులు తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్షుడు దున్నా సతీష్ ఆధ ్వర్యంలో వాహనాల్లో మునుగోడు చేరుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమక్షంలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్ధి భారీ మెజార్టీతో గెలుపొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సరిపడా అందని పాఠ్య పుస్తకాలు

నడిగూడెం, ఆగస్టు 21 ప్రభాతవార్త

విద్యా సంవత్స రం ప్రారంభమై రెండు మాసాలు గడిచినా సరిపడా పాఠ్యపుస్తకాలు అందకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటి వరకు 60-70 శాతం లోపు పాఠ్య పుస్తకాలు మాత్రమే సరఫరా చేయడంతో విద్యార్థులు నష్టపోతున్నారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంతో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పాఠ్యపుస్తకాలు మాత్రం పూర్తి స్థాయిలో అందకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌ఎ-1 పరీక్ష పూర్తి అయింది. ఈ నెలాఖరులో ఎఫ్‌ఎ-2 పరీక్షలు కూడా ప్రారంభం కానున్నాయి. సెప్టెంబర్ 26 నుండి దసరా సెలవులు ఇవ్వనున్నారు. ఇప్పటి వరకు పుస్తకాలు సరిపడా ఇవ్వకపోవడంతో చదువులో వెను కబడి పోతున్నామని విద్యార్థులు అంటున్నారు. మూడు, నాలుగు దఫాలుగా పుస్తకాలు సరఫరా చేసినప్పటికీ పూర్తి స్థాయిలో అందని పరిస్థితి. విద్యార్ధి సంఘాల నాయకులు కూడా పుస్తకాలు అందించాలని ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సరిపడా పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయాలని పలు వురు ఎస్‌ఎంసి సభ్యులు కోరుతున్నారు.

## 2 వేల అడుగు జాతీయ పతాకంతో నేడు భారీ ర్యాలీ

కోదాడ రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల, స్వర్ణభారతి ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో నేడు కిట్స్ కళాశాల ప్రాంగణం నుండి నాగుబండి రామ్మూర్తి నగర్ వరకు 2 వేల అడుగుల జాతీయ పతాకంతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు, పెద్దలు, విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బోనాల పండుగ

అనంతగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని పాలారం, వెంకట్రాంపురం, అమీనాబాద్, బొజ్జగూడెం తండా, గోండ్రియాల గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని ఆలయానికి చేరుకుని ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు బాగా పండాలని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడు కున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వేణుగోపాలపురంలో వన భోజనాలు

నడిగూడెం, ఆగస్టు 21 ప్రభాతవార్త



మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో ఆదివారం వనభోజనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ వెలుపల తోటల్లో కార్యక్రమాన్ని చేపట్టగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణమాసంలో భాగంగా ఈ కార్య క్రమాన్ని చేపట్టారు. కుటుంబ సభ్యులంతా ఆనందోత్సా హాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండమళ్ల స్వరూపా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 'చే'జారుతున్న కాంగ్రెస్ సర్పంచ్‌లు, నాయకులు



మర్రిగూడ, ఆగస్టు 21 ప్రభాతవార్త

మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో రాజకీయ వలసలు జోరందుకున్నాయి. మండలంలో అధికార పార్టీకి పోటాపోటీగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి, అధినాయకత్వానికి వలసల భాద తప్పడం లేదు. ఈ క్రమంలో అంతంపేట సర్పంచ్ మాదగోని శేఖర్‌గౌడ్ ఆదివారం మంత్రి జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ సమక్షంలో టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మంత్రి జగదీష్‌రెడ్డి ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా లెంకలపల్లి సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పాక నగేష్ యాదవ్, రాజాపేట తండా సర్పంచ్ నూన్సా వత్ సక్కుభాయి బిచ్చనాయక్, లెంక లపల్లి ఎంపిటిసి శ్రీశైలం, నామాపురం మాజీ ఎంపిటిసి జాజుల శంకర్‌గౌడ్ సమక్షంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, సరంపేట కాంగ్రెస్ నాయకులు వెన్నమళ్ల నర్సి ంహులు కాంగ్రెస్ పార్టీ నుండి టిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఇదే పరిస్థితి కొనసాగితే మండలంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం చర్యలు చేపట్టి వలసల నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో మండలంతో పాటు నియోజకవర్గంలో ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపిలోకి వెళ్లిన తక్షణమే ఆయన వెంట మరో నాలుగు గ్రామాల కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఇరువురు కాంగ్రెస్ ఎంపిటిసిలు బిజెపిలోకి వెళ్లేందుకు రంగం సిద్దమైనట్లు విశ్వసనీయ సమాచారం.

## పెన్షన్ కార్డుల పంపిణీ

నాంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త



మండలంలోని స్వాములవారి లింగోటం, దామెర గ్రామపంచాయితీలలో ఆదివారం ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు ఎంపిపి ఏడుదొడ్ల శ్వేతా రవీందర్‌రెడ్డి పెన్షన్ కార్డులను పంపిణీ చేశారు. క్యూఆర్ కోడ్ కలిగిన రాష్ట్ర ప్రభుత్వం అంద జేసిన కార్డులను ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బెక్కం రమేష్, సర్పంచ్ దామెర యాదయ్య, ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, ఎంపిడివో శేషుకుమార్, వార్డు సభ్యులు అన్నెపాక ఈదయ్య, మారగోని యాదయ్య, పంచాయితీ కార్యదర్శులు జావీద్, బాబా తదితరులు పా ల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంలో వనమహోత్సవం

నడిగూడెం, ఆగస్టు 21 ప్రభాతవార్త



స్వతంత్ర భారత వజ్రోత్స వాల్లో భాగంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం వన మహోత్స వ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ వజ్రోత్స వాలను 15 రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాటిన మొక్క లను సంరక్షించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, ఎంపి టిసి గుండు శ్రీనివాస్, ఎంపిడివో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, వైద్యాధికారి సంజయ్‌కుమార్, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, ఎపివో వెంకన్న, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భోనాల పండుగ

గుండాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :

మండలంలోని వివిద గ్రామాల్లో ఆదివారం రాత్రి భోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని మరిపడిగ, సుద్దాల, బ్రాహ్మణపల్లి, గంగాపురం గ్రామాల్లో భోనాల పండుగ పురస్కరించుకుని గ్రామ దేవతలకు నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మొక్కలు తీర్చుకున్నారు. భోనాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సర్పంచ్‌లు కుక్కదూగ శ్రీనివాస్, దార సైదులు, బండారు సంధ్య, ఉపెంద్రలు విద్యుత్ సౌకర్యం కల్పించారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

-దేవరకొండ శాసన సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

దేవరకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి అని దేవరకొండ శాసన సభ్యులు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ మండలం ముదిగొండ గ్రామంలో కనకదుర్గమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతనతో మానసిక ప్రశాంతత అని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రబుత్వం దేవాలయ అభివృద్ధికి పెద్ద పీట వేసింది అని ఆయన అన్నారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగసు జాన్ యాదవ్, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, కంకణాల వెంకట్ రెడ్డి, బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపురంలో కొవ్వొత్తులతో నివాళులు

రాజాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాజపేట మండల పరిధిలోని రఘునాథపురం గ్రామంలో శనివారం రాత్రి రాజస్థాన్ లో జరిగిన దళిత బాలుడు కుండలోని నీళ్లు తాగిన కారణంగా టీచర్ దాడి వల్ల మరణించిన ఇంద్ర మేఘవాల్ కి ఆలేరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ కొమ్ము సరిత, రాజపేట మండల కో కన్వీనర్ కొమ్ము ప్రకాష్ గార్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించడం జరిగింది. ఇందులో సెక్టర్ కమిటీ కన్వీనర్ కలకుంట్ల కొమురయ్య, కన్వీనర్ కలకుంట్ల ప్రశాంత్ ,రఘునాథపురం గ్రామ శాఖ కన్వీనర్ కలకుంట్ల చంద్రబాబు, క్రాంతి, జిన్ని, శేఖర్, అరుణ్, నాగమణి, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ దంపతులు

యాదగిరిగుట్ట, ఆగస్టు 21,ప్రభాతవార్త:



75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా యాదాద్రి పురపాలక సంఘం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రహ్లాద వెంచర్ లోని 10% లాండ్‌లో యాదాద్రి మున్సిపల్ చైర్ పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ దంపతులు మొక్కలు నాటారు. వైస్ చైర్మన్ మేదబోయిన కాటంరజ్ యాదవ్,, కమిషనర్ శ్రవణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్,,బూడిద సురేందర్, మరియు గ్రామస్తులు, మున్సిపల్ స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో సామూహిక బోనాలు

రాజాపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాజపేట మండల కేంద్రంలో ఆదివారం గొల్ల కురుమ కులస్తులు సామూహికంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సాంప్రదాయంగా డబ్బు చెక్కులతో బోనాలను పాటలు పాడుతూ గ్రామ దేవతల వద్ద పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ప్రజలు ప్రాంతం సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా వారు కోరుకుంటూ మొక్కలు చెల్లించుకున్నారు.

## కుంబాభిషేకం మహోత్సవంలో వంగపల్లి అంజయ్య స్వామి

యాదగిరిగుట్ట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



శ్రీ కాణిపాకం క్షేత్రంలో వెలిసిన శ్రీ స్వయంబు వరసిద్ధి వినాయక స్వామి కుంభాభిషేక మహోత్సవమునకు ట్రస్టు బోర్డు మెంబర్ మరియు శ్రీ వాసవి సేవా సమితి జాతీయ గౌరవ సభ్యులు ముప్వల నరసింహులు, శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు పూరి సురేష్ శెట్టి ఆహ్వాన పత్రిక పంపగా పూరి సురేష్ శెట్టి మాట్లాడుతూ శ్రీ వాసవి సేవా సమితి తరపున కైలాసపురం రేణుక ఎల్లమ్మ మాత శ్రీ వాసవి మాత ఉపాసకులు శ్రీ వాసవి సేవాసమితి జాతీయ ధార్మిక కమిటీ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామిని పంపడం జరిగినది .ఆదివారం ఈ సందర్భంగా ముప్వల నరసింహులు అంజయ్య స్వామికి సన్మానం చేసి ఆశీ ర్వదింపజేశారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, మదనపల్లి ఆర్యవైశ్య అధ్యక్షుడు ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కురుమ కులస్తుల బోనాల పండుగ

రాజపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

యాదాద్రి బువనగిరి జిల్లా రాజపేట మండలంలోని సోమారం గ్రామంలో కురుమ కులస్తుల కుల దైవమైనటువంటి శ్రీ అక్క మహంకాళి, బీరప్ప కామరావతి, శ్రీ పోచమ్మ దేవతలకు ఈ శ్రావణ మాసం సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. అదేవిధంగా కురుమ కులస్తులు కుల దైవమైనటువంటి శ్రీ అక్క మహంకాళి బీరప్ప తామరావతి దేవతలకు కురుమకుల పెద్దలు అయినటువంటి పెద్ద కుర్మ పుప్పాల సిద్దులు, కురుమ సంఘం అధ్యక్షులు పుప్పాల నరసయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు యువతీ యువకులు చిన్నలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని దేవతలను దర్శించుకోని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ముక్కులు సమర్పించి దేవతలను వేడుకున్నారు.

## 12వ రోజు కొనసాగుతున్న దీక్ష

రాజపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ ఆదివారం 12వ రోజు జేసీ ఆధ్వర్యంలో రిలే దీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల పండుగ శుభకార్యాలు ఉన్నప్పటికీ వాటన్నిటిని పక్కకు పెట్టి మండలంగా ప్రకటించాలని 12 గ్రామాల జేసీ నాయకులు దీక్షలో పాల్గొన్నారు. తమకు రఘునాథపురం మండలం ఏర్పాటుతోనే నిజమైన పండుగని వారి పేర్కొన్నారు.

## వేద పండితులు గురున్ పూజ వివాహా వేడుకలు

యాదగిరిగుట్ట,ఆగస్టు 21, ప్రభాతవార్త:

వేద పండితులు గౌరీభట్ల గురున్ వివాహ వేడుకలు ఆదివారం సాంప్రదాయబద్ధంగా జరిగాయి. హైదరాబాదులోని ఎల్లమ్మ దేవాలయంలో గురున్ పూజ దంపతుల వివాహ వేడుకల కు పలువురు హాజరై అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు బంధువులు ఆప్తులు అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంట్లో చోరీ.. 18 తులాల బంగారం, వెండి అపహరణ

మిర్యాలగూడ క్రైం, అగస్టు 21 ప్రభాతవార్త



పట్టణ శివారులోని రవీంద్రనగర్‌కాలనీలో ఆదివారం దొంగతనం జరిగిన ఘటన వెలుగు చూసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మిర్యాలగూడ మున్సిపాలిటీలో వర్కింగ్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న షేక్ అస్గర్ రవీంద్రనగర్‌కాలనీలో నివాసముంటున్నాడు. అనారోగ్యం భారిన పడిన అస్గర్ 20 రోజులుగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో తండ్రిని చూసేందుకు మున్సిపల్ కాంట్రాక్టర్ అయిన కుమారుడు అన్వర్ భార్య పిల్లలతో కలిసి రెండు రోజుల క్రితం హైద్రాబాద్ వెళ్లి అదివారం ఉదయం తిరిగి వచ్చాడు. గేట్ తీసి ఇంట్లోకి ప్రవేశించగా తలుపు తాళం గొళ్ళెం విరిగి పడి ఉన్నాయి. లోపలికి వెళ్ల చూడగా బెడ్‌రూమ్‌లో ఉన్న రెండు బీరువాలు తెరిచి ఉన్నాయి. తండ్రి వైద్య ఖర్చుల కోసం బీరువాలో ఉన్న 18తులాలకు పైగా బంగారు నగలు, 2కిలోల వెండిని దొంగలు దొంగిలించుకెళినట్లు గుర్తించారు. హెవీ గేజ్ బీరువాలను గడ్డపారల సాయంతో తెరిచినట్లు అనవాళ్లు ఉన్నాయి. దొంగతనం విషయమై రూరల్ పోలీసులకు సమాచారం ఇవ్వగా క్లూస్ టీమ్ సాయంతో వచ్చిన పోలీసులు అధారాలు సేకరించారు. మున్సిపల్ ఉద్యోగి ఇంట్లో దొంగతనం జరిగిన విషయం తెలిసిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్, ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డిలు బాధితుడు అన్వర్‌ను దొంగతనం విషయమై అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ నర్సింహులు తెలిపారు.

## వనమహోత్సవం

అనంతగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వజ్రోత్సవాలను 15 రోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. నాటిన మొక్కలను సంరక్షించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరితహారం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్రా సుధారాణి, ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపీవో నాగేశ్వరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, టిఎలు, ఎపీవో, గ్రామపంచాయితీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కలు

- మాజీ ఎమ్మెల్యే విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, అగస్టు 21 ప్రభాతవార్త



పర్యావరణ సమతుల్యతకు విరివిగా మొక్కలు నాటాలని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా అదివారం మిర్యాలగూడ మండలం జంకుతండాలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మితో కలిసి మాస్ ప్లాంటేషన్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 9 నుండి 22 వరకు ప్రభుత్వం వజ్రోత్సవాల అవశ్యకతను తెలియజేసేందుకు రూపొందించిన కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబునాయక్, ఎంపిఓ వీరారెడ్డి, సర్పంచ్ రవీందర్‌నాయక్, టిఎ పురుషోత్తం, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని 29వ వార్డులో బీరుపగుడి, మజీద్ పరిసర ప్రాంతాల్లో కౌన్సిలర్ జావీద్ అధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష,వార్డు అధ్యక్షులు ప్రవీణ్, గిరి, మాజీద్, పాషా, శ్రీనివాస్‌రెడ్డి, అర్‌పి నిర్మల తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా అదివారం మిర్యాలగూడ మండలం ములకలకాలువలో పార్క్‌లో సర్పంచ్ భోగబోయిన రాజుయాదవ్ అధ్వర్యంలో సుమారు 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, అశావర్కర్లు, విబికె తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం:

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఈనెల 9 నుండి 22 వరకు ప్రభుత్వం వజ్రోత్సవాల అవశ్యకతను తెలియజేసేందుకు రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అదివారం మండలకేంద్రంలోని గిరిజన మినీగురుకుల పాఠశాలలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి ధనావత్ భారతి, ఎంపిడిఓ అలివేలుమంగమ్మలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవుల పెంపే లక్ష్యంగా ప్రభుత్వం గతంలో చేపట్టిన హరితహారానికి అనుసంధానంగా ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమాల్లో నాటిన మొక్కలను పరిరక్షించాల్సిన బాధ్యత విద్యార్థులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ బిక్షంరాజు, ఉపసర్పంచ్ పివి శ్రీనివాస్, అనుముల శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాచూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, ఫీల్డ్‌అసిస్టెంట్ వెంకన్న, పాల్గొన్నారు.

## నాటిన మొక్కలను భాధ్యతగా సంరక్షించాలి



మునగాల, ఆగస్టు 21 ప్రభాతవార్త

నాటిన ప్రతి మొక్కను భాధ్యతగా పెంచాలని జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించి మహావృక్షంగా పెరిగేలా చూసుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో పిడి సుందరి కిరణ్‌కుమార్, ఎపిడి పెంటయ్య, ఎంపిపి యలకా బిందు, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఎంపిడివో వెంకటేశ్వర్లు, నారాయణగూడెం సర్పంచ్ వెంకటరెడ్డి, వివిధ శాఖల అధికారులు, టిఎ రాంబాబు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సభకు 25 బస్సుల ఏర్పాటు

భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :

22వ తేదిన హైదరాబాద్‌లోని ఎల్‌బి స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమానికి జిల్లా నుండి 25 బస్సులను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే జెడ్పిటిసి, ఎంపిపిలు, పిఎసిఎస్ చైర్మన్, మున్సిపల్ చైర్మన్‌లు, రైతుబంధు కమిటి సభ్యులు, దేవాదాయ శాఖ చైర్మన్, జిల్లా అధికారులకు కలిపి 5 బస్సులను సమభావన సంఘాలకు, స్వయం సహాయ స:గాల సభ్యులకు 20 బస్సులను కేటాయించినట్లు దినితో పాటు ప్రతి బస్సుకు ఒక పోలీస్ సిబ్బందిని కూడా అటాచ్ చేయడం జరిగిందని, జిల్లా నుండి మొత్తం 1,383 మంది స్వాతంత్ర భారత వజ్రోత్సవాల ముగింపు వేడుకలకు హాజరవుతున్నారని, వాహనాలన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరుతాయని అందరూ సమయ పాలన పాటించాలని కలెక్టర్ తెలిపారు.

# మహాత్మాగాంధీ చిత్ర ప్రదర్శన

**భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేట్ విద్యార్థులకు మహాత్మాగాంధి చలన చిత్రాన్ని ఉచితంగా చూపించాలనే ఉద్దేశంతో జిల్లాలోని 9 థియేటర్లను ఎంపిక చేసినట్లు జిల్లా కల్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. భువనగిరి పట్టణంలోని వసుందర, భద్రాద్రి థియేటర్, వలిగొండలోని వెంకటేశ్వర థియేటర్, చౌటుప్పల్‌లోని అంజిరెడ్డి, శ్రీనివాస థియేటర్, యాదగిరిగుట్టలోని లక్ష్మి థియేటర్, రాజాపేటలోని వంశీ కృష్ణ థియేటర్, మోత్కూర్‌లోని వెంకటేశ్వర థియేటర్‌లలో ఈ నెల 9వ తేది నుండి 11వ తేది వరకు మూడు రోజులు, 16వ తేది నుండి 21వ తేది వరకు ఆరు రోజులు మొత్తం తొమ్మిది రోజులు జిల్లాలోని తొమ్మిది థియేటర్లలో మహాత్మాగాంధి సినిమాను పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ప్రదర్శించడం జరిగిందని, ప్రదర్శనలో భాగంగా ఆదివారం 1,229 మంది విద్యార్థులు సినిమా చూసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇంకా కొంతమంది విద్యార్థులు మహాత్మా గాంధి సినిమా చూడవల్సి ఉన్నందున వారి కొరకు ప్రత్యేకంగా మోత్కూర్, బీబీనగర్, వలిగొండలలో రేపు మహాత్మా గాంధి చలన చిత్రాన్ని అదనంగా ప్రదర్శించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# ఈత వనాలను సంరక్షించాలి



**భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ఈత వనాలను ఏర్పాటు చేసి వాటిని సంరక్షించాలని పిసిసిఎఫ్ మోహన్ చంద్ర ఫర్గేన్ అన్నారు. స్వాతంత్ర వ జ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం భువనగిరి మండలం ఎర్రంబెల్లి గ్రామంలో ఈత మొక్కలు ప్లాంటేషన్, వనమహోత్సవం కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి ఈత వనాలతో గీత కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్‌తివారి, అడీషనల్ డిఆర్‌డిఓ నాగిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ఎంపిడిఓ నరేందర్‌రెడ్డి, జెడ్పిటిసి సుబ్బూరు బీరు మల్లయ్య, ఐబిఏఈజి అంబికా, ఏపిఓ జి.బాలస్వామి, ఎక్సైజ్ ఎస్సై సాయి కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆద్యాత్మికంగా భక్తిభావం కలిగి ఉండాలి



**మోటకొండూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ ఆద్యాత్మికంగా భక్తిభావం కలిగి ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునిత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దిలావర్‌పూర్ గ్రామంలో శ్రీవైకుంఠ వెంచర్‌లో జెఎస్‌ఆర్ గ్రూప సన్‌సిటి చైర్మన్ జడపల్లి లక్ష్మినారాయణగౌడ్‌లు నిర్మించి హనుమాన్ విగ్రహ ఆవిష్కరణను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన దిలావర్‌పూర్ గ్రామంలో 45 అడుగుల ఆంజానేయ స్వామి దేవాలయాన్ని నిర్మించడం, పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు, నవగ్రహాలు విగ్రహాలను కనువిందుగా నిర్మించి ప్రజలకు అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పైళ్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, ఎంపిటిసి పల్లా వెంకట్‌రెడ్డి, మాజి పిఏసిఎస్ చైర్మన్ పల్ల జోగిరెడ్డి, దిలావర్‌పూర్ సర ్పంచ్ చొప్పరి మాధవి, ఎంపిటిసి పన్నాల అంజిరెడ్డి, బుగ్గ పద్మ శ్రీశైలం, టిఆర్‌ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు కృష్ణంరాజు, పన్నాల నవీన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, సుదగాని హరిశంకర్‌గౌడ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్‌లో భోనాలు




**భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

పట్టణంలోని గాంధినగర్ పరిసర ప్రాంతాల్లో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్దఎత్తున భోనాలతో అమ్మవారి నైవేద్యం సమర్పించారు. అలాగే పిసిసి మాజి కార్యదర్శి తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పచ్చాల హేమలత జగన్‌మోహన్, గనబోయిన భూమయ్య, నరాల జంగయ్య, ఎరిగె సురేందర్, ఆవుల వినోద్‌కుమార్, చాగంటి సురేష్, నల్లవెల్లి సిద్దేశ్వర్, ఎర్ర శంకరయ్య, బాంబుల కోటేష్, గుండెగల్ల శ్రీనివాస్, సోమ రవీందర్‌రెడ్డి, లెంకలపల్లి కిషోర్, నరాల ఎట్టయ్య, ఆవుల వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

విప్లవ ఉద్యమాలకు పుట్టినిల్లు భువనగిరిలో సోమ,మంగళవారాల్లో నిర్వహిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పిలుపునిచ్చారు. ఆదివారం భువనగిరి సిపిఐ కార్యాలయంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్‌తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ నెల 22,23 తేదిల్లో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న సిపిఐ జిల్లా మహాసభల గురించి వివరించారు. జిల్లా మహాసభల సందర్భంగా సోమవారం గంజ్ మార్కెట్ 10 వేల మందితో బారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ మాజి ప్రధాన కార్యదర్శి, మాజి పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి, మాజి రాజ్యసభ సభ్యులు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకట్‌రెడ్డి హాజరవుతున్నారని వెల్లడించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేశ్, ఎండి.ఇమ్రాన్, సిపిఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములు, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష , సహాయ కార్యదర్శి మల్లేశ్, ఆలేరు పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరాజు, సిపిఐ పట్టణ నాయకులు చొప్పరి సత్తయ్య తదితరులు పాల్గొనా ్నరు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నారాయణగిరి బాలాజి వెంచర్‌లో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా మున్సిపల్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి మొక్కలు బవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిటిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ ఎస్.బాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, కౌన్సిలర్లు కర్ణాటి రవీందర్, గుండు మదు, కుడికాల అఖిల బల్‌రాం, సామల మల్లారెడ్డి, బోగ బానుమతి, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్పిటల్ సేవలను వినియోగించుకోండి



**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

పురపాలక కేంద్రంలో ఆదివారం కృష్ణవేణి మల్టిస్పెషాలిటి హాస్పిటల్‌ను ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ప్రారంభించారు. హాస్పిటల్ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. రోగులకు ఇబ్బంది కలుగకుండా 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి రోగులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, స్వామిరెడ్డి, ఎంపిపి మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ బాతిక లింగస్వామి, మండల అధ్యక్షులు పాటి సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, కర్ణాటి రవీందర్, మదు, సామల మల్లారెడ్డి, కుడికాల అఖిల, శ్రీశాంక్, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్‌ఏల తక్షణమే పేస్కేలు అమలు చేయాలి



**గుండాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

గౌరవ వేతనంపై విధులు నిర్వహిస్తున ్న గ్రామ సేవకులకు తక్షణమే పేస్కేలు అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీర్ల అయిలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన గుండాలలో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట గత 27 రోజులుగా విఆర్‌ఏలు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ నుండి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఏళ్ల తరబడి వారసత్వంగా విఆర్‌ఏ వృత్తిని నమ్ముకుని బ్రతుకు బండిని కొనసాగిస్తున్న కుటుంబాలకు బాసటగా నిలవాల్సిన కేసిఆర్ నిర్లక్ష్యం చూపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్, నాయకులు కెమిడి రవికుమార్, సుదగాని రాంచంద్రయ్య, కెమిడి సోమయ్య, అత్తి సత్తయ ్య, వడపర్తి బాస్కర్, చంద్రగిరి రాజు, బండెల ప్రమోద్, ఆకుల అంజనేయులు, కందుకూరి చందుతో పాటు విఆర్‌ఏ సంఘం ప్రతినిధులు బాస్కర్, మహబూబ్‌అలీ, మమత, సత్తయ్య, సంజీవ, లక్ష్మణ్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెగిపోయిన రహదారులు నిలిచిపోయిన ప్రయాణాలు

## పట్టించుకోని అధికార యంత్రాంగం



**గుండాల, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

ఇటీవల దంచికొట్టిన వానలతో మండలంలో ప్రధానమైన రహదారులకు గండ్లు పడ్డాయి. ప్రధానంగా మండలంలోని గంగాపుం, గుండాల గ్రామాల మద్య, నూనెగూడెం, గుండాల గ్రామాల మద్య, మరిపడిగ, సీతారాంపురం గ్రామాల మద్య కాజ్‌వేలకు సమీపంలో రోడ్లు గండ్లు ఏర్పాడి రవాణా సౌకర్యాలు పూర్తిగా నిలిచిపోయాయి. మండల కేంద్రానికి రావాలంటే ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నా కనికరించే నాధుడే కరువయ్యాడు. ఈ రహదారుల గుండా వచ్చే ఆర్టిసి బస్సులు సైతం గత 20 రోజులుగా నిలిచిపోయినా సంబందిత అధికారులు సైతం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి పక్కా ప్రణాళికలతో మరమ్మత్తులు చేపట్టాలని మాజి ఎంపిపి ద్యాప కృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

# స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు

చిట్యాల రూరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త




దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డిల మార్గనిర్దేశం, జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో జిల్లాలో 15 రోజులుగా నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు విజయవంతమయ్యాయి. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా వార్డులు, గ్రామాల్లో చేపట్టిన కార్యక్రమాలు దేశభక్తి పూరిత వాతావరణంలో భారత స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకునేలా ప్రజలందరిలో దేశభక్తి, ఐక్యతను పురికొల్పేలా సమున్నతంగా అంగరంగ వైభవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 9 నుండి 21వ తేదీ వరకు భారత స్వతంత్ర వజ్రోత్సవ ద్విసప్తాహం కార్యక్రమాలు ప్రతి రోజు నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లా మంత్రి ఆగస్టు 9న ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులతో నల్లగొండలో సమావేశం జరిపి భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకలు నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 9న మంత్రి జగదీష్‌రెడ్డి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, ఎస్పీ రెమా రాజేశ్వరి, స్థానిక ప్రజాప్రతినిధులు పట్టణంలోని 47వ వార్డులో ఇంటింటికి జాతీయ జెండాలను పంపిణీ చేశారు. 10న వజ్రోత్సవ వనమహోత్సవంలో భాగంగా గ్రామగ్రామాలన మొక్కలు నాటడం, ఫ్రీడమ్ పార్కుల ఏర్పాటు, 11న జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం పరేడ్ గ్రౌండ్ నుడి కోమటిరెడ్డి ప్రతీక్‌మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు వందలాది మందితో ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. 12న రాఖీ సందర్భంగా వివిధ మీడియా సంస్థల ద్వారా ప్రత్యేక వజ్రోత్సవ కార్యక్రమాల ప్రసారాలకు విజ్ఞప్తి, 13న విద్యార్థులు, యువకులు, మహిళలు, వివిధ సామాజిక వర్గాల భాగస్వామ్యంతో ఫ్రీడమ్ ర్యాలీల నిర్వహణ, 14న జిల్లా కేంద్రంలో ఎన్‌జి కళాశాల నుండి సుభాష్ చంద్రబోస్ విగ్రహం వరకు భారీ జాతీయ పతాక ప్రదర్శన వందల మంది విద్యార్థులతో నిర్వహించారు. క్లాక్ టవర్‌లో 100 అడుగుల ఎత్తులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయంత్రం సాంస్కృతిక సారథి కళాకారుల చేత నియోజకవర్గ కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక జానపద కార్యక్రమాలు నిర్వహించారు. 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో జరిగిన అభివృద్ధిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన, స్టాల్‌ల ఏర్పాటు కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 16న ఏకకాలంలో తెలంగాణ వ్యాప్తంగా సామూహిక జాతీయ గీతాలాపన, సాయంత్రం కవి సమ్మేళనాలు, 17న రక్తదాన శిబిరాలు, 18న ఫ్రీడమ్ కప్ పేరుతో క్రీడల నిర్వహణ, 19న దవాఖానాలు, వృద్ధాశ్రమాలు, అనాధ శరణాలయాల్లో పండ్లు, స్వీట్లు పంపిణీ, 20న దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని ప్రకటించే విధంగా ముగ్గుల పోటీలు, ఆకాశంలో హరివిల్లు, అందాల రంగవల్లులు నిర్వహించారు. 21న స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని పండుగ వాతావరణంలో పట్టణంలోని నీలగిరి అర్బన్ పార్కులో వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమం ద్వారా జిల్లాలోని అన్ని పట్టణాలు, గ్రామాల్లో అన్ని ప్రభుత్వ శాఖల సహకారంతో జిల్లాలో లక్షకు పైగా మొక్కలు నాటారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశా ల మేరకు ఈ నెల 9 నుండి 11 వరకు అదే విధంగా 16 నుండి 21వ తేదీ వరకు 6-10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా గాంధీ చిత్రాన్ని ప్రదర్శించారు. 83,541 మంది విద్యార్థులు ఈ చిత్రాన్ని వీక్షించారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేల జి ల్లా కేంద్రం నల్లగొండతో సహా మున్సిపాలిటీలు, మండల్లోని ప్రభుత్వ కార్యాల యా లు, గ్రామాలు విద్యుత్ దీప కాంతులతో ప్రజలకు కనువిందు చేశాయి. ప్రధాన కూడ లులు విద్యుత్ కాంతులతో జిగేలుమన్నాయి. ఈ నెల 9 నుండి 21 వరకు నిర్వ హించిన స్వతంత్ర భారత్ వజ్రోత్సవ కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని జి ల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి తెలిపారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించేలా స్వతం త సమరయోధుల త్యాగాలను తెలియజేసేలా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర వ్రహించిన వజ్రోత్సవ వేడుకల్లో భాగస్వామ్యమైన ప్రజాప్రతినిధులు, అధికారులు, పౌరులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. నిర్దేశిత షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు విజయవంతం అయ్యేలా కృషి చేసిన అధికారులకు జిల్లా కలెక్టర్ అభినందనలు తెలి పారు.

## పిచ్చమ్మకు నివాళులు అర్పించిన గుత్తా,మంత్రి

పలువురు నాయకులు,ప్రజాప్రతినిధుల పరామర్శ



పిచ్చమ్మకు నివాళులు అర్పిస్తున్న గుత్తా,మంత్రి,నాయకులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన నల్లగొండ జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి తల్లి కి.శే.బండ పిచ్చమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించారు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖామాత్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, పార్లమెంటు సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, యాదాద్రి భువనగిరి జడ్‌పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్, రాష్ట్ర ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ కంచర్ల కృష్ణారెడ్డి, నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం, వివిధ మండలాల జడ్‌పిటిసిలు, వివిధ మండలాల ఎంపిపిలు సర్పంచులు,ఎంపిటిసిలు,నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతమైన స్వాతంత్ర వజ్రోత్సవాలు

భువనగిరి, ఆగస్టు 21 ప్రభాతవార్త :

స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా స్వతంత్ర భారత వజ్రోత్సవాలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినందున వారి ఆదేశాల మేరకు జిల్లాలో స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను అందరిక సహాయ సహకారాలతో ఘనంగా విజయవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా 8వ తేది ముఖ్యమంత్రి గారిచే హెచ్‌ఐసిసిలో ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరైనట్లు ఆమె తెలిపారు. 9వ తేదిన జతీయ పథాకాల పంపిణిలో భాగంగా జిల్లాకు వచ్చి 2 లక్షల 60 వేల జాతీయ జెండాలను జిల్లా వ్యాప్తంగా పంపిణి చేసినట్లు తెలిపారు. 10వ తేదిన జిల్లా అంతటా వన మహోత్సవాలు నిర్వహించి 75 మొక్కలకు తక్కువ కాకుండా మొక్కలు నాటినట్లు తెలిపారు. 11వ తేదిన ఫ్రీడం రన్, 12న జాతీయ సమైఖ్యత రక్షబంధన్ కార్యక్రమం, సమాచార శాఖ దేశభక్తిపై అందజేసిన సినిమాలను స్థానికంగా ప్రసారమయ్యే 10 లోకల్ కేబుల్ చానల్‌లలో రోజు మొత్తం నిరంతరాయంగా ప్రదర్శించినట్లు తెలిపారు. 13న పాఠశాల విద్యార్థులు, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్, స్కౌట్ అండ్ గైడ్స్, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు స్థానిక జూనియర్ కాలేజి నుండి 300 మీటర్ల జాతీయ పతాకాన్ని విద్యార్థులు ప్రదర్శిస్తూ భువనగిరి ఖిల్లా వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. 14వ తేదిన జానపద కళాకారుల ప్రదర్శనలో భాగంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ప్రదర్శన నిర్వహించామన్నారు. 15వ తేదిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితా మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పతాకావిష్కరణ నిర్వహించారని తెలిపారు. 16వ తేదిన తెలంగాణ రాష్ట్ర సామూహిక జాతీయ గీతాలపన కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరై సామూహిక జాతీ గీతాలాపన నిర్వహించారు. 17న జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో రక్తదాన శిభిరాలు, 18న ఫ్రీడం కప్ బహుకరణ, 19న ఆసుపత్రులు, వృద్ధాశ్రమాల్లో అనాథ ఆశ్రమాలలో, జైలులో పండ్లు, స్వీట్లు, బెడ్‌షీట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. 20వ జిల్లా వ్యాప్తంగా రంగోలి కార్యక్రమాని పేద్ద ఎత్తున నిర్వహించినట్లు తెలిపారు. 21న వన మహోత్సవంలో నిర్వహించేందుకు ఆదేశించినందున జిల్లాకు నిర్దేశించిన టార్గెట్‌ను అదిగమించి రెండు లక్షల మొక్కలు నాటేందుకు డిఆర్‌డిఓ, డిపిఓ, డిడబ్ల్యూఓ, ఎంపిఓ, మున్సిపల్ కమీషనర్స్, ఎక్సైజ్ శాఖ, ఆటవీ శాఖ, ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల యాజమాన్యాలు టార్గెట్‌ను పూర్తి చేయడానికి సమిష్టిగా కృషి చేయడం అబినందించదగ్గ విషయమని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. స్వాతంత్ర భారత వజ్రోత్సవాల కార్యక్రమాలను మొదటి నుండి ఇప్పటి వరకు విజయవంతం చేయడంలో తమ సహాయ సహకారాలు అందించిన ప్రతీ ఒక్కరికి ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాల యాజమాన్యలకు, విద్యార్థులకు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి, అందరూ మున్సిపల్ కమీషనర్‌లకు, ఎంపిడిఓలు, ఎంపిఓలకు, డిపిఓ, సిబ్బందికి, డిఆర్‌డిఏ సిబ్బందికి, డిఈఓ, సిబ్బందికి, పోలీస్ శాఖకు, యువజన సంక్షేమ శాఖకు, ఆర్‌డిఓలకు, అందరూ తహశీల్దార్‌లకు, ఎంఎస్‌ఓలకు, డిపిఆర్‌ఓ సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బందికి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మిడియా ప్రతినిధులకు, జిల్లాలోని సినిమా థియేటర్ల యాజమాన్యల వారికి స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా కార్యక్రమాన్ని జిల్లాలో దిగ్విజయంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి దన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ హరితహారం దేశంలోనే ప్రతిష్టాత్మకం



వనమహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

దేవరకొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త:

తెలంగాణ హరితహారం దేశంలోనే ప్రతిష్టాత్మక కార్యక్రమమని దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో వజ్రోత్సవ వేడుకల సందంర్భంగా వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు, పర్యావరణ పరిరక్షణకు చెట్లే మూలాధారం అని చెట్లను పెంచి ప్రాణవాయువును పంచాలని ఆయన తెలిపారు. గత రెండు వారాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వ పిలుపుమేరకు దేవరకొండ నియోజకవర్గంలో 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపీపీ జాను యాదవ్, జెడ్పిటిసి అరుణ సురేష్ గౌడ్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హనుమంతు వెంకటేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కంకణాల వెంకటరెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, లోకసాని తిరుపతయ్య, సైదులు, రైస్, వేముల రాజు, తౌఫిక్ ఖాద్రి, స్థానిక కౌన్సిలర్ మల్లేశ్వరి శ్రీశైలం, బొడ్డుపల్లి కృష్ణ, సామల రవి, వెంకటయ్య, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

## సాగర్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి సలహాదారు



నాగార్జునసాగర్, ఆగస్టు 21 ప్రభాతవార్త:

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ఆదివారం నాడు రిటైర్డ్ ఐపిఎస్ అధికారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు ఏకే ఖాన్ కుటుంబం సతీసమేతంగా సందర్శించారు. నాగార్జునసాగర్‌లోని విజయ్‌విహార్ అతిథి గృహానికి చేరుకున్న వీరికి స్థానిక ప్రోటోకాల్ విభాగం డిప్యూటీ తహశీల్దార్ శరత్‌చంద్ర, స్థానిక ఎస్ఐ రాంబాబు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంను, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాన్ని సందర్శించారు. అటు తరువాత తెలంగాణ టూరిజం లాంచీలో నాగర్జున కొండను చేరుకుని అక్కడ పురావస్తు మ్యూజియంను సందర్శించిన అనంతరం పునర్నిర్మించిన మహాస్తూపం, సింహాల విహారం సందర్శించారు. బుద్ధవనం ప్రాజెక్టులో బుద్ధని పాదాలకు పుష్పాంజలి ఘటించిన అనంతరం బుద్ధచరిత వనం, స్తూప వనాన్ని, మహాస్తూపాన్ని ఎంతో ఆసక్తిగా సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడు సత్యనారాయణ, నాగార్జునసాగర్, నాగార్జునకొండ, బుద్ధవనం ప్రాజెక్టు విశేషాలను వివరించారు. ఈ సందంర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధవనం ప్రాజెక్టు అద్భుతమైన కట్టడం అని బుద్ధుని జీవితం ఇక్కడ తీర్చిదిద్దన్నారు. ఎంతో ప్రశాంతమైన వాతావరణంలో ఇటువంటి మహా అద్భుత కట్టడాన్ని నిర్మించడం గరి వ్వంచదగిన విషయం అన్నారు.